ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శుక్రవారం,ఏప్రిల్,03,2026
పేజీలు : 8

## చౌదరిగుడాలోని పలు గ్రామాలలో గ్రామసభలు విజయవంతం

చౌదరిగూడ ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్):-జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో గ్రామ సభలో నిర్వహించడం జరిగింది. చౌదరిగూడ గ్రామ సభలో సర్పంచ్ బోదంపాటి శ్వేత పాల్గొని ప్రభుత్వ పతకాలు ఇందిరమ్మ ఇల్లు. పెన్షన్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. కొత్త రేషన్ కార్డులు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కొత్త పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం:జిల్లా కలెక్టర్

నిర్మల్,ఏప్రిల్ 2(ప్రజాదర్బార్, ప్రతినిధి) గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చాలని వివరించారు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.అధికారులంతా జవాబుదా రీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా



వ్యవహరం చాలని తెలిపారు. గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథ కాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. అమలు పరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు.ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ కి స్వాగతం పలికిన మంత్రి వెంకట్ రెడ్డి

నల్లగొండ ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్)నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.



## అబ్బో సమీకృత భూభారతి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి పొంగులేటి

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 2 ప్రజా దర్బార రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల ఐదు మండలాల అనుగుణంగా భారతి పైలెట్ ప్రాజెక్టును పోర్టల్ ప్రారంభించారు ఓ భారతి గత ప్రభుత్వం ధరణి పేరుతో ప్రజలను సమస్యలతో అనేక రకాలుగా బాధపెట్టినదని ఆ యొక్క సమస్యలు రాకుండా ధరణి బంగాళాఖాతంలో

వేసామని రాష్ట్ర ప్రభుత్వం భూభారతితో ప్రజలకు ఇలాంటి ఇబ్బంది కలవకుండా రిజిస్ట్రేషన్ చేసినప్పుడు రైతు భూమి యొక్క సరిహద్దులు నక్ష సర్వే చేయడం రోర్ యంత్రంతో భూ సమస్య పరిష్కరించడం జరుగుతుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు అనేక రకాలుగా భూమి ఉన్న పాస్ బుక్ లేనట్లు పాసుబుక్కున్న పాల్గొన్న భూమి లేనట్లు రైతులు అనేక రకాలుగా భూ సమస్యలతో కోర్టులో వివాదం అనేక సమస్యలతో సతమవుతున్నటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం భూభారతి ఏర్పాటు చేయడం జరిగినదని కార్యక్రమంలో సాదా బైల ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసిన వారికి భూ సమస్య అవుతుందని వారు తెలిపారు సర్వే చేయడానికి సర్వే చేయడానికి ప్రత్యేక సర్వేలను శిక్షణ గుర్తించి మండలాలు ఎంపిక చేయడం జరిగినదని బీసీలు జిపిఓ వీఆర్ఏలను నియమించడం జరిగినదని వారు తెలిపారు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫస్ట్ విడుదల 3,500 ఇండ్లను మంజూరు చేయడం జరిగినదని 120 ఇండ్లు సమస్యలతో బిల్లు ఆఫ్ చేయడం జరిగినదని గతంలో బేస్ మెట్ల బిల్లు సిమెంటు తీసుకోవడం వలన ఇండ్లకు బిల్లులు చెల్లించలేదని ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు మరి ఇప్పుడు కూడా 3500 మంజూరు చేయాలని వారు కోరారు అదేవిధంగా వెల్దండ మండలం చౌదర్పల్లి కుప్పగండ్ల భూ సమస్యను పరిష్కరించాలని మంచి దృష్టికి తీసుకువెళ్లారు త్వరలో సమస్యను పరిశీలించి పరిష్కరించడానికి తన వంతు బాధ్యతగా పనులు చేస్తాడని వారి తెలిపారు ఆమనగల్ మండలంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్థలం కావాలని కార్యాలయాలు మంజూరు మంజూరు చేయాలని వారి కోరారు ఉన్నత అధికారులు రాష్ట్ర జర్నల్ సెక్రటరీ నితిన్ కుమార్ స్పెషల్ జెంట్ కలెక్టర్ చంద్రారెడ్డి ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సిసింద్రావు ఎమ్మార్వో ఖాదర్ కదిరి మున్సిపల్ కమిషనర్ శంకర్ ఎమ్మార్వై సంపత్ కుమార్ ముఖ్య నాయకులు ఏఐసిసి సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ ప త్య నాయక్ మార్కెట్ చైర్పర్సన్ యాట గీత నరసింహ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు మాడుగుల బట్టు కిషన్ రెడ్డి ఆమనగల్ జగన్ క కొండపల్లి తలకొండపల్లి డోకూరు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా సంఘాలు పాల్గొన్నారు



## వార్డు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం:చైర్మన్ సీఎం సురేష్





అయిజ ఏప్రిల్ 02( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ పరిధిలో గల 8వ వార్డులో గురువారం భరత్ నగర్, గాజుల పేట కాలనీల్లో పర్యటించిన చైర్మన్ సీఎం, వైస్ చైర్మన్ మాల నర్సింహులుతో కలిసి స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులోని వీధుల్లో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి వీధి దీపాలు మరియు డ్రైనేజీ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.

దీనిపై స్పందించిన ఆయన, స్వయంగా సమస్య ఉన్న ప్రాంతాలను సందర్శించి, త్వరలోనే డ్రైనేజీ పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చాకలి నర్సింహులు, నెస వెంకటేష్, బషీర్, బండ మల్లేష్, మైలే హనుమత్, కేక్ వీరన్న మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మేడికుందలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఘనంగా



వట్పల్లి, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్ ): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో నలుగురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ్మన్న జ్యోతి, ప్యారారం శివలీల, చాకలి సుజాత, చాకలి సబిత నిర్మించుకున్న ఇళ్లను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జ్యోషి, గ్రామ సర్పంచ్ చంద్రకళ కచూర్ రావు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రమేష్ జ్యోషి మాట్లాడుతూ, మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పత్రి విట్టల్, శంకరప్ప, నాగయ్య, హబీబ్, అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, దిగంబర్ రావు, వెంకట్ పాటిల్, పోచయ్య, విష్ణు, సురేష్, డీలర్ బేతయ్య, పాపయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి..
## నివాళులు అర్పించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్2:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిబిసిడిఓ పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ బాధితునికి అందజేత



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 02(ప్రజాదర్బార్): కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ ఇటీవలి తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోవడం తో కాల్వ శ్రీరాంపూర్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోస్టల్ ద్వారా పోగొట్టుకొన్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి గురువారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడు తూ..మొబైల్ ఫోన్లు చోరీకి గురైన,పోగొట్టుకున్న బాధితులు సీఈఐఆర్ (సెంట్రల్ ఈక్విమెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. చోరీ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా దొంగత నమైన మొబైల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించవచ్చని తెలిపారు. చోరి అయిన ఫోన్ ల వివరా లను సీఈఐఆర్ పోర్టల్ లో ఎంట్రీ చేసి రికవరీలో సహాయపడిన సిబ్బందిని ఎస్సై వెంకటేష్ అభినందించారు. పోగొట్టుకున్న తమ ఫోన్ ను రికవరీ చేసి అందించిన ఎస్ఐ కి ఈ సందర్భంగా బాధితులు కృతజ్ఞ తలు తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు,అను మానిత వస్తువులు,దొరికినట్లయితే వాటిని పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని పోలీస్ వారు తెలిపారు.

## మహిళా సమాఖ్య భవనానికి మంత్రి శంకుస్థాపన

గోవిందరావు పేట, ఏప్రిల్ 02(ప్రజాదర్బార్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, సమావేశాలకు భవనాలు, అనేక సంక్షేమ పథకాలు అందించి వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాంపల్లి గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ

కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 03:సిద్దిపేట జిల్లా కొండపాక మండలం రాంపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో ముందుగా గ్రామసభను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి పంపించిన సందేశాన్ని గ్రామస్తులకు చదివి వినిపించడం జరిగింది . అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారుల వారిగా వివరించారు. ఈ సందర్భంగా పంటల కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయింపు మరియు గ్రామాన్ని సాగునీరు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరగా సర్పంచ్ సంబంధించిన శాఖ మంత్రి వద్దకు విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించాలంటే సేంద్రియ వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని, పంట మార్పిడి విధానం రైతులు పాటించాలని, గ్రామంలోని కోతుల బెడదను, వీధి కుక్కలను నివారించాలని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని గ్రామపంచాయతీలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మ మల్లయ్య , గ్రామ పాలకవర్గం సభ్యులు , పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి యువకుడు హనుమంతుడిలా మారాలి

## పలు ఆలయాలను దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ఏప్రిల్ 02: ప్రజా దర్బార్ ప్రతినిధి: ప్రతి యువకుడు హనుమంతుడిలా మారాలని, నిజాయితీగా ఉంటూ ధర్మాన్ని నిలబెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తెలిపారు. హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉదయం సారంగాపూర్, నీరుగొండ హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ పవిత్రమైన రోజు మనమందరము ఒక సంకల్పం చేయాలని, సమాజ సేవలో ముందుండాలన్నారు. ధర్మ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఇది ఒక పండుగ మాత్రమే కాదని, మనలోని శక్తిని మేల్కొలిపే రోజు అన్నారు. శ్రీరాముడి సేవలో హనుమంతుడు చూపిన అంకితభావం, నిజాయితీ, ధైర్యం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అన్నారు. భక్తి, బలం, నిబద్ధతకు ప్రతీకైన ఆంజనేయస్వామి



అందరికీ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఇందూరులో నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర తెలంగాణలోనే అతిపెద్ద శోభాయాత్రగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, పుట్ట వీరేందర్, మాయావార్ కృష్ణ, పవన్ ముందడ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా 10 వ తరగతి పరీక్షలు




వెంకటాపురం/ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 02(ప్రజా దర్బార్): జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరం 10 వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు సిద్ధార్థ రెడ్డి వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు అందరూ హాజరై, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు పరీక్షకు మధ్య ఉన్న రోజులలో పాఠశాలకు హాజరై తదుపరి పరీక్షకు సిద్ధం కావాలని, ఉపాధ్యాయుల సలహాలు సందేహాలను నివృత్తి ద్వారా ఉత్తమ ఫలితాల సాధన కృషి చేయాలని వారు అన్నారు.

# గ్రావెల్ రోడ్డుకి భూమి పూజ నిర్వహించి

## రోడ్డు పనులు ప్రారంభించిన:- మరకాల లక్ష్మారెడ్డి

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1, (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో దశాబ్దాల కాలం నుండి రైతుల పొలాలకు వెళ్ళేటువంటి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, ఎమ్మెల్యే వెంటనే స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 12 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది, కొంగల నాగులు ఇంటి వద్ద నుండి జలగం వెంగళరావు ప్రాజెక్టు వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయబడింది, బుధవారం భూమి పూజ నిర్వహించి స్థానికంగా ఉన్న దేవాలయంలో అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించరు




, ఈ కార్యక్రమం గురించి మరకల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలోనేలపట్ల శ్రీనివాస్ రెడ్డి, చావా తిరుపతిరావు, గుడిమెట్ల శ్రీను, మిద్దే శివాజీ, అచ్చిన అప్పారావు ( వార్డ్ నెంబర్ ), బినిని రామకృష్ణ ( వార్డ్ మెంబర్ ), మాజీ సర్పంచ్ కురం కృష్ణ,మరి కొంతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో పశువుల అంగడి ప్రారంభం -- గ్రామ అభివృద్ధికి కొత్త అడుగు

మర్రిగూడ ఏప్రిల్ 02 ప్రజాదర్బార్ మండల కేంద్రంలో పశువుల అంగడి ఘనంగా ప్రారంభమైంది.మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష -- లోకేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి అంగడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామానికి పూర్వ వైభవం తీసుకురావడం, రైతులు మరియు పశుపోషకులకు సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా ఈ అంగడిని ప్రారంభించామని తెలిపారు.పరిసర గ్రామాల ప్రజలు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంగడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పశువుల అంగడి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించడంతో పాటు రైతులకు మంచి వాణిజ్య వేదికగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ మహేశ్వరం రమేష్, వార్డు సభ్యులు యండి జమీర్, మహేశ్వరం యాదమ్మ రమేష్, జర్పుల హనుమంతు, నల్ల శేఖర్ గౌడ్, గ్యార వెంకటమ్మ యదయ్య, తిరుమని అంజమ్మ, చెరుకు శ్రీరామ్ గౌడ్, సత్తయ్య, అంజయ్య, నగేష్, రాజేందర్ రెడ్డి, రవి, శ్రీరాములు, శ్రీకాంత్, గణేష్ తదితరులు, అలాగే వ్యాపారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాలిక



మహాదేవపూర్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 02, ఎడపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములు చేయడం కోసం ప్రభుత్వ పథకాలపై చర్చ లబ్ధిదారుల అభిప్రాయాలు అవసరాలు గ్రామ సమస్యలు పారిశుధ్యం పథకాలపై ప్రధాన చర్చ ప్రజా సంక్షేమ పథకాలు రైతు భరోసా పథకం సన్న వడ్ల కొనుగోలు బోనస్ ఇందిరమ్మ ఇల్లు జీవిత బీమా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కి గ్యాస్ సిలిండర్ చేయూత పింఛన్లు గృహ జ్యోతి కల్యాణ లక్ష్మి కొత్త రేషన్ కార్డు వెలుగు పథకం కుటుంబ భీమా పథకం గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం మధ్యాహ్న భోజనం గ్రామ అభివృద్ధికై అర్హులైన వారు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏఈఓ ధర్మేందర్,జీపీఓ బౌతు రాజశేఖర్, ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ, గ్రామ కార్యదర్శి మహేష్ ,వార్డు సభ్యులు కుమ్మరి రాజమణి, కన్నూరి పద్మ, కుమ్మరి రజినికుమార్, చేకూర్తి శేఖర్ మహిళా సంఘాల అధ్యక్షురాలు చేకూర్తి సౌందర్య,వివోఏ కుమ్మరి భారతి, ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం శ్రీమంజరి, అంగన్వాడీ టీచర్లు,తదితరులు హాజరవడం జరిగింది.కార్యక్రమం అనంతరం గురుకులాల్లో సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య.



# ఆ తరం వెళ్ళిపోతోంది.!-ప్రేమ, ఆప్యాయత తో వుండండి

కొత్తూరు, ఎప్రిల్ 02 (ప్రజా దర్బార్): తరాలు మారిపోతున్నాయి.. వెళ్లిపోతున్న తరాలతో ప్రేమ ఆప్యాయతలు పంచి ఆ తరం వారితో అనందంగా గడుపుదాం. ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది.అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం.

డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. టివి లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జిపిఎస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ఏసి లు, కూలర్లు లేకున్నాఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువు,బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రి ళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి - అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం.

కిలోమీటర్ల దూరాన్ని సైతం

క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే - వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. కోఫ్లీ సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు-తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటిముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం.భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపు రూపమైన వ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే,భవిష్యత్తు అంధకారమే!

## ఆ తరం వారి గొప్పతనం తెలుసుకుందాం



# ఇసుక రవాణా పేరిట దోపిడి.ఆర్టిఏ అధికారుల జాడెక్కడ..





బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగేందుకు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్కువ ధరలో ఇంటి నిర్మాణం చేపట్టేలా మంజీరా క్వారీ చించో నుండి ఇసుక తరలించేందుకు డిడికి అమౌంట్ లేకుండా ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ఇసుకను తరలించేందుకు ట్రాక్టర్ యజమా నులు రవాణా పేరిట ఇందిరమ్మ లబ్ధిదారుల నుండి అధిక ధర వసూలు చేస్తున్నారు. దీన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, ట్రాక్టర్ యజమానులతో మీటింగ్ ను ఏర్పాటు చేసి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక భారం కావద్దని ఉద్దేశ్యంతో తక్కువ ధరకు ఇసుకను రవాణా చేయాలని నిర్ణయించారు. కిష్టాపూర్ గ్రామంలో 106, చించోలిలో 85 ట్రాక్టర్లు ఉన్నాయి. ఒక్కొక్క ట్రాక్టర్ మూడు ట్రిప్పుల చొప్పున ఇసుకను రవాణా చేస్తున్నారు. సగటున రోజుకు 550 ట్రిప్పులు కొడుతున్నారు. బీర్కూర్ మండలం చించోలి, కిష్టాపూర్ మంజీరా క్వారీ నుండి బాన్సువాడకు ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ కిరాయి రవాణా కు రూ. 2 వేలు రేటు నిర్ణయించారు. కానీ కొన్ని రోజుల వరకు ఎమ్మెల్యే ఆదేశాలను ట్రాక్టర్ యజమానులు పాటించారు. మళ్లీ చించోలి, కిష్టాపూర్ నుండి బాన్సువాడ తరలించేందుకు రూ 3000 అధిక ధరలకు ట్రాక్టర్ యజమానులు రవాణా పేరుతో బాన్సువాడ తరలించేందుకు గతంలో 2000 ఉండగా ప్రస్తుతం 3000 వరకు వసులు చేస్తున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక వేసేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కానీ ట్రాక్టర్ యజమానులు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. చించోలి, కిష్టాపూర్ నుండి ఇసుక రవాణా గ్రామాల వారీగా ట్రాక్టర్ రవాణా కిరాయి నిర్ణయించారు. కానీ ఉదాహరణకు ఎమ్మెల్యే రేటు నిర్ణయించినప్పుడు బాన్సువాడకు రూ 200 0 వేలు నిర్ణయించారు. కానీ లబ్ధిదారుల నుండి ప్రస్తుతం రూ 3000 వేలు వసూలు చేస్తున్నారు.కిష్టపూర్ నుండి బీర్కూర్ కు 2000 వేలు, దుర్కి గ్రామానికి 2800 ఇలా ఒక్కొక్క గ్రామానికి నిర్ణయించిన రేట్ల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. లబ్ధిదారులకు ట్రాక్టర్ రవాణా కిరాయి యజమానులకు తక్కువ కిరాయి తీసుకోవాలని చెప్పినప్పటికీ కుదరదని ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా కేటాయిస్తుంది. ప్రభుత్వ పనులకు ఒక ట్రాక్టర్ కు రూ. 660 రూపాయలు డీడీ, ప్రైవేటు పనులకు అవసరాలకు గాను ఒక ట్రాక్టర్ కు 900 రూపాయలు జిల్లా కలెక్టర్ పేరు మీద డిడి తీయాలిసి ఉంది. వారి దగ్గర సామాన్యుడు ఇందిరమ్మ లబ్ధిదారులు ఇసుక కావాలంటే ముందుగా ట్రాక్టర్ యజమానులు దగ్గర రేటు వారు డిసైడ్ చేస్తారు. అంతే మోతాదులో కిరాయి ఇస్తే సరే, లేదంటే ఇసుక తీసుకోరావడం కుదరదు అని ట్రాక్టర్ యజమానులు అంటారు. అంతా తమకు నచ్చినట్లు వ్యవహరిస్తూ ఇందిరమ్మ లబ్ధిదారులకు, సామాన్య ప్రజలకు కాంట్రాక్టర్లకు ట్రాక్టర్ యజమానులు చుక్కలు చూపిస్తున్నారు. రవాణా పేరిట అధిక వసూలు చేసి ఇందిరమ్మ లబ్ధిదారులకు, సామాన్య ప్రజలకు ఇసుక భారం పడుతుంది ఇప్పటికైనా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఇందిరమ్మ లబ్ధిదారులకు సామాన్య ప్రజలకు రవాణా ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. విరుద్ధంగా నడిచే వాహనాల వాడే ట్రాక్టర్లు కమర్షియల్ అవసరాలకు వాడుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా ఆర్టిఏ అధికారి మాత్రం చూసి చూడనట్లు వ్యవహరి స్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ కు నంబర్ ప్లేట్, పిట్నెస్ ఉన్నా లేకున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తు న్నారు. డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నా లేకున్నా చూసి చూడన ట్లు వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్ అధిక స్పీడ్ తో ఇటీవల మొండి సడక్, కొల్లూరులో రెండు ప్రమా దాలు జరిగాయి. ప్రమా దాలు నివారించాల్సిన అధికా రులే తనిఖీలు చేయకుం డా చూసి చూడనట్లు వ్యవహా రిస్తు న్నారు. ఇంత జరుగు తున్న జిల్లా ఆర్టిఏ అ ధికా రులు ప్రేక్షక పాత్ర పోషిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా ఆర్టీఏ అధికారులు నిబం ధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;మండల పరిధిలోని వల్లాపురం గ్రామానికి చెందిన వట్టికూటి ఉపేందర్ ఉమాదేవి కూతురు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం శ్రీరంగాపురం శ్రీ సాయి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేయగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వల్లాపురం మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య తవణం వెంకటరెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య సొసైటీ మాజీ డైరెక్టర్ వట్టికూటి వెంకన్న పార్టీ నాయకులు జాన్మియా వీరబాబు ప్రదీప్ రంగయ్య ప్రతాప్ రెడ్డి నర్సయ్య రామకోటి నాగేందర్ వేణు భీమయ్య వెంకన్న వీరయ్య యాదగిరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 02 ప్రజా దర్బార్ విజ్ఞానాన్ని పంచుటలో ముందంజలో చైర్మన్ వీరబాబు గ్రంథాలయాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న చైర్మన్ పసుపులేటి వీరబాబు జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీ నందు నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ఏర్పాటు చేయడం జరిగినది గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు. గ్రంథాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు.పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు గారు సూచించారు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు.

# అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

## --భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు--రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం






జగిత్యాల, ఏప్రిల్02,(ప్రజాధర్బార్)జగిత్యాల జిల్లా మాల్యాల మండలం లోని కొండగట్టు లో జరుగుతున్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి వైర్లెస్ సెట్ల ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ అన్ని విభాగాల మధ్య సమన్వయం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మాల విరమణ, దర్శ నం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు ముఖ్యంగా రాత్రి వేళల్లో పటిష్ట బందోబస్తు కొనసాగించాలని, అనుకోని ఘటనలు చోటుచేసుకున్న వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎ భక్తుల కోసం ప్రత్యేక హెల్ప్‌డె స్కులు ఏర్పాటు భక్తులకు తక్షణ సహాయం అందించే దుకు పోలీస్, రెవెన్యూ మరియు వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్గమధ్యంలో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి, తాగునీరు, ప్రథమ చికిత్స, మార్గదర్శక సేవలు అందిస్తున్నారు.అలాగే రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్ల వినియోగం హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలి నడకన కొండగట్టుకు చేరుకునే సమయంలో ముఖ్యంగా రోడ్డు ఇరువైపులా జాగ్రత్తగా నడుస్తూ వాహనాలను గమనిస్తూ తమ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలో బాగంగా భక్తుల యొక్క బ్యాగులు, జెండాలు మరియు ఇతర వస్తువులపై రేడియం స్టిక్కర్లను అంటించారు చీకటి సమయంలో కూడా ఈ రేడియం స్టిక్కర్లు స్పష్టంగా కనిపించడంతో వాహనదారులు దూరం నుంచే భక్తులను గమనించి తమ వాహనాల వేగాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చుఅన్నారు.

# సమస్యలు ఉన్నాయి.. పట్టించుకోండి సార్ గ్రామ సభలలో ప్రజల మొర..

## -అధికార ప్రభుత్వ హామీలు ఏమైనట్లు.-మా కష్టాలు మీకు కనిపించడం లేదా..?




కొత్తూరు, ఏప్రిల్ 02 (ప్రజా దర్బార్): మాకు సమస్యలు చాలా వున్నాయి.. కానీ వాటిని పట్టించుకొనే వారే లేరని కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలో జరిగిన గ్రామ సభలలో ప్రజలు అధికారులు, నాయకులతో మొర పెట్టుకున్నారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక లో భాగంగా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమస్యలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఒక్కొక్కటిగా సమస్యలు వెలుగులోకి తెచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇస్తామన్నారు.. ఎక్కడ.. అంటూ ప్రశ్నించారు. అదేవిధంగా కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లలో కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది ఎదురుచూస్తున్నారని, త్వరగా చేపట్టాలని కోరారు. అదేవిధంగా 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ అందరికీ అందడం లేదని, మరి ఎవరికి ఇస్తున్నారో ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయల గౌరవ పెన్షన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని దృష్టికి తెచ్చారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వీటన్నింటిని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని కోరారు.కొత్తూరు మున్సిపాలిటీ వార్డులలో, మండలం లోని గ్రామ పంచాయతీ ల వద్ద జరిగిన గ్రామ సభలలో ప్రజలు ఎక్కువ శాతం పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ళు వెంటనే మంజూరు చేయాలని అధికారులను కోరారు. కొన్ని గ్రామ సభలలో గ్రామలలో బెల్టు షాపుల వల్ల యువకులు మద్యానికి బానిసలుగా మారుతున్నారని బెల్టు షాపులను వెంటనే తొలగించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల సమస్యలు పరిష్కారించే దిశగా ఉన్నత అధికారులకు నివేదికలు అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ గ్రామ సభలలో కొత్తూరు తహసీల్దార్ ముంతాజ్ బేగం, ప్రత్యేక అధికారి హరీష్,మున్సిపల్ కమీషనర్ బాలాజీ, మున్సిపల్ ఛైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్ తోపాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పార్టీలకు అతీతంగా నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కంటి సంరక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



చేవెళ్ల,ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి సంరక్షణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కంటి సంబంధిత సమస్యలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కంటి పరీక్షలు, చికిత్సలు మరియు ఇతర అవసరమైన సేవలు అందు బాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

గద్వాల ఏప్రిల్ 2 ప్రజాదర్బార్:జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 6 న జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి జయప్రదం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయ పార్టీలు ,సామాజిక ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న సామ్రాజ్యవాద దాడులకు వ్యతిరేకంగా, ప్రపంచ శాంతిని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించు శాంతి ర్యాలీలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అమెరికా చేస్తున్న వలసవాద, సామ్రాజ్యవాద దాడుల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల వల్ల లక్షల సంఖ్యలో చిన్నారులు, వృద్ధులు, ప్రజలు మరణిస్తున్నారని, కోట్లాది మంది నిరాశ్రయులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో నిరంతరం కొనసాగుతున్న యుద్ధాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా నిరుద్యోగం పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవన వ్యయం వి ఆర్థిక వ్యవస్థ తిరోగమనం బాట పడుతుందని, ఈ ప్రభావం భారతదేశం పై కూడా పడుతుందని అన్నారు ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 6న అనగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీ ప్రారంభమై పాత బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహం ముందు వరకు కొనసాగుతుందని తెలిపారు . ఈ ర్యాలీకి ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై యుద్ధ వ్యతిరేక వైఖరిని కొనసాగించి, ప్రపంచ శాంతి కోసం చేసే పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

### తూతూమంత్రంగా 'ప్రజాపాలన'..

# సమస్యల పరిష్కారంలో విఫలం

### బీఆర్ఎస్ కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి ధ్వజం



పరకాల ప్రజాదర్బార్ ఏప్రిల్2:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమం కేవలం తూతూమంత్రంగా సాగుతోందని, ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశం అధికారులకు లేనట్లు కనిపిస్తోందని పరకాల 1వ వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, రాత్రికి రాత్రి నిర్ణయాలు తీసుకుంటూ హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆయన మండిపడ్డారు. గతంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను తిరిగి ఇచ్చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. పాత దరఖాస్తులతో పాటు ఇప్పుడు అందిన దరఖాస్తులను కూడా తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వార్డులో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు చెప్పుకునే అవకాశం లేకుండా హడాహుడి చేశారు. పాలు వార్డుల్లో పారిశుధ్య లోపం డ్రైనేజీలు సక్రమంగా లేక మురుగు వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనివల్ల దోమల ఉధృతి పెరిగి రోగాల బారిన పడే ప్రమాదం ఉందనీ అన్నారు. వీధిలైట్ల సమస్య వార్డులో చాలా చోట్ల వీధిలైట్లు వెలగక ప్రజలు చీకట్లో నానా అవస్థలు పడుతున్నారు. కోతులు, వీధి కుక్కల సంచారం వల్ల ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ప్రజాపాలన అంటే కేవలం దరఖాస్తులు తీసుకోవడం మాత్రమే కాదని, ప్రజల కనీస అవసరాలను తీర్చడమేనని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డులోని డ్రైనేజీ, తాగునీరు, వీధిలైట్ల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను

# ఎవరినివ్యక్తిగతంగా విమర్శించలేదు.....

### రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా

మెదక్ ప్రతినిధి, ఏప్రిల్ 2: (ప్రజాదర్బార్ ) ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరిని కూడా వ్యక్తిగతంగా విమర్శించలేదు అని రైతుల కోసం సింగూరు నీటి విడుదలకు పోరాటం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్త అన్నారు. సింగూర్ ప్రాజెక్టు నుండి ఘనాపూర్ ఆయకట్టుకు నీటి విడుదలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని ఎవరిని కూడా వ్యక్తిగతంగ ఎమ్మెల్యే దూషించలేదు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సింగూరు ప్రాజెక్టులో 0.75 టీఎంసీ నీరు ఉన్నప్పుడు ఘనాపూర్ ఆయకట్టు రైతుల కోసం 0.20 టీఎంసీల నీటిని విడుదల చేసిన సందర్భాన్ని గుర్తు చేసినారు. ఎమ్మెల్యే ఘనపూర్ ఆయకట్టుకు నీళ్ల విడుదల విషయంపై అసెంబ్లీ నందు తెలంగాణ రాష్ట్ర మంత్రుల దగ్గరకు వెళ్లి నీళ్ల విడుదలకై ప్రయత్నం చేసిన మాట వాస్తవం కాదా! నీటి విడుదల కోసం 23-3-2026 నాడు జీవో ఇచ్చిన విషయం తెలుసుకొని మేము కూడా రైతు కుటుంబంలో నుండి వచ్చిన వారం కాబట్టి రైతుల పక్షాన సంతోషం వ్యక్తం చేసిన మాట నిజం. మేము టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రెస్ మీట్ పెట్టి సంతోష పడినందుకు నీళ్ల విడుదల ఆగిపోయిందా కాంగ్రెస్ పార్టీ నాయకులే సమాధానం చెప్పవలసి ఉందన్నారు. 23-3-2026 నాడు నీటి విడుదలకై జీవో విడుదల చేస్తే ఈ రోజు వరకు కూడా నీటి విడుదల కాలేదు. ఇట్టి విషయంపై అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అస్తమానం రైతు ప్రభుత్వం అని చెప్పే పార్టీ రైతు బోనస్ విషయంలో వరి పండించిన రైతులకు ప్రతి క్వింటాల్కు 500 రూపాయలు బోనసిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మాట మార్చినది నిజం కాదా! అంతేకాకుండా వానాకాలంలో పండించిన వరి పంటకు బోనస్ ఇచ్చి యాసాంగిలో పండించిన వడ్లకు బోనస్ ఇవ్వనిది నిజం కాదా! రైతు బంధు విషయంలో ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు ఎగ్గొట్టి ఎకరాకు 12 వేల రూపాయలు ఇచ్చి ఈసారి ఒక ఎకరం పంటకు మాత్రమే 6000 రూపాయలు రైతు భరోసా ఇచ్చిన మాట నిజం కాదా అని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నాం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే ఉద్యమాల్లో నుండి వచ్చిన పార్టీ ఎవరి బెదిరింపులకు



గాని ఎవరి హెచ్చరికలకు గాని భయపడే పార్టీ కాదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు

## ఎలమంచమ్మ గుడి వద్దకు నూతన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన..

ప్రజాదర్బార్, మోతె, 2 ఏప్రిల్ మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో యలమంచమ్మతల్లీ గుడి వద్దకు కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుంచి వచ్చిన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మండల నాయకులు వీరండి రామాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేరడ వాయి గ్రామ సర్పంచ్ దారమల్ల గోవర్ధన్ ,తుమ్మగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఉబ్బపల్లి ఈదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లు కరుణాకర్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రావణ్ రెడ్డి, కొడకండ్ల వెంకట నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాదగాని సత్యం,



మాదాసు సైదులు, దుంపటి వెంకన్న, నరేష్ నాయక్, నేరడ వాయి గ్రామ నాయకులు కండక్టర్ వెంకన్న, బోజ్య నాయక్, దారమల్ల ఈదయ్య, నరసయ్య,లాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు




జిన్నారం, ఏప్రిల్ 2 (ప్రజాదర్బార్):జిన్నారం మండల వ్యాప్తంగా హనుమాన్ విజయోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహిం చబడ్డాయి. మండలంలోని జిన్నారం, మందారం, శివనగర్ తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ర్యాలీలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మం డల కేంద్రం జిన్నారంలో ఉదయం స్థానిక హనుమాన్ ఆలయంలో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయాన్ని పుష్పాలతో అందంగా అలంక రించగా, భక్తులు ఉదయం నుంచే భారీగా తరలివ చ్చారు. పూజల అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.మందారం గ్రామంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని బొల్లారం సిఐ రవీం దర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.గ్రామ వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువకులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాషాయ జెండాలు, భక్తి గీతాలతో గ్రామ మంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పలువురు గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు కూడా ర్యాలీలో పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ర్యాలీ అనంతరం మందారం గ్రామంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు భోజన ప్రసాదాలు అందజేయగా, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. శివనగర్‌లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో గ్రామస్తులు, యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ భక్తి, ఉత్సాహాలతో నిండిపోయింది. మొత్తంగా ఉమ్మడి జిన్నారం మండల వ్యాప్తంగా నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ వేడుకలు భక్తి, ఐక్యత, సామాజిక సమన్వయానికి ప్రతీకగా నిలిచాయి.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబరా నటిన సంబరాలు హనుమాన్ జయంతి సందర్భంగా కోడూరు హనుమాన్ గర్భగుడి నుండి హనుమాన్ జయంతి ర్యాలీ

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 2:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హాలో ఆలయాల్లో గురువారం రోజు ఘనంగా వేడుకల నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం మరియు వేద పండితుల మధ్య యజ్ఞాలు కోడూరు హనుమాన్ ఆలయంలో పురాతన టెంపుల్ హనుమాన్1616 సంవత్సరంలో పూజలు నిర్వహించేవారు దిన దిన అభివృద్ధి కామీ పేట అని పిలిచేవారు రాను రాను కామారెడ్డి కామారెడ్డి పేట రెడ్డిని పిలిచేవారు కామారెడ్డి చుట్టుపక్కల కామారెడ్డి అడవి ప్రాంతంగా ఉండేది ఒకప్పుడు కిలోమీటర్ల అడవి ప్రాంతంగా ఉండేది ఆ సమయంలో శ్రీ ఆంజనేయ స్వామి వెలిసిన ప్రత్యక్ష దైవం మా రామ శరణు తో అక్కడ ఉండే పండితులు పూజలు నిర్వహించేవారు తరాలు మారిన తరాలు మారిన స్వామి వారి కొరకు గర్భగుడిని గురువారం రోజు పౌర్ణమి పురస్కరించుకొని యజ్ఞాలు నిర్వహించారు అనంతరము స్వామివారి జైశ్రీరామ్ నినాదాలతో కామారెడ్డి లోని పట్టణాల వీధుల గుండా ర్యాలీగా ఇలాంటి అవాంఛను సంఘటన లేకుండా పోలీసు బంధువస్థల మధ్య ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అధికారులు కార్పొరేటర్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు భక్తుల సందడితో పలు ఆలయాల్లో అన్నదానాలు పెద్ద ఎత్తున నిర్వహించారు కామారెడ్డి పట్టణంలో కేంద్రంలోని హాలో ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కామారెడ్డి పట్టణం భక్తుల సందడితో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు కామారెడ్డి పట్టణంలో ఉండాలని ఉ ండాలని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో అన్నదానము బియ్యం చందా రూపంలో స్వామి వారి పేరుపై దక్షిణాలు సమర్పించారు




## ఆన్లైన్ లోనే ఇసుక సరఫరా:జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్02(ప్రజాదర్బార్) జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారా నే చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అం శాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి ల తో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం మరియు ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. . ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉ ండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పి పి టి ద్వారా ఇసుక ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకునే విదా నాన్ని ఇ డి ఎం మహమ్మద్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,ఈ ఈ పి ఆర్ ఉమేష్,ఎ డి మైనింగ్ సత్యనారాయణ, పెద్దేముల్, బషీరాబాద్, బొంరాస్ పేట్, తాండూర్ మండలాల తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రటరీ లు, డి ఇ లు, ఎ ఇ లు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 18 వ వార్డులో సమస్యలు పరిష్కరిస్తాం



ములుగు,ఏప్రిల్02(ప్రజాదర్బార్): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం 18 వ వార్డులో 99 రోజుల కార్యచరణ సమావేశం నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇల్లు 36,గృ హజ్యోతి 12,గృహలక్ష్మి 07,చేయూత పెన్షన్ 13,రే షన్ కార్డ్ 03 లో మొత్తం 71 అప్లికేషన్ ల రూపంలో ప్రజల సమస్యలు వార్డు కౌన్సిలర్ బైకాని అనూష సాగర్ యాదవ్ స్వీకరించారు.ప్రజల సమ స్యలు పరిష్కరిస్తాం అని కౌన్సిలర్ తెలిపారు.ఈ కార్యక్ర మంలో అధికారులు ఏఇ బి. రవి,మున్సిపాలిటీ జవాన్ శీలం రాము, వార్డు ప్రజలు గుండెబోయిన ఓదెలు, బైకాని సమ్మయ్య, మర్రి కొమురయ్య బొజ్జల బొందమ్మ గొర్రె శ్రీనివాస్ బైకాని రాజయ్య ఉజ్జల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివన్నగూడెం గ్రామసభలో కీలక నిర్ణయాలు

మర్రిగూడ, ఏప్రిల్ 2 ప్రజాదర్బార్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శివన్నగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి, భద్రతా చర్యలపై విస్తృత చర్చ జరిగింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ హాజరయ్యారు.సభలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు వంటి అనేక అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు .దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలపై ప్రజలు నేరుగా ప్రశ్నలు సంధించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాపోలు యాదగిరి గట్టిగా స్పందిస్తూ గ్రామంలో నాటు సారా (అక్రమ మద్యం) కార్యకలాపాలను అసలు సహించబోమని స్పష్టం చేశారు. “ఎవరు అక్రమంగా నాటు సారా తయారీ లేదా విక్రయం చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎలాంటి రాజీ ఉండదు” అని హెచ్చరించారు. గ్రామ యువత భవిష్యత్తును కాపాడాలంటే ఇలాంటి దుష్ప్రవర్తనలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్రామ శుభ్రతపై కూడా సర్పంచ్ రాపోలు యాదగిరి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి ఇంటి ముందున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. “శుభ్రతను పాటించే కుటుంబాలను గుర్తించి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తాం” అని ప్రకటించారు.ముఖ్య అతిథి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 182లో ఉన్న సుమారు 27 ఎకరాలను సర్వే చేసి గ్రామ అవసరాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఇల్లు లేని వారికి, స్థలం లేని నిరుపేదలకు ఆ భూమిలో స్థలాలు కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ప్రతి గల్లీలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు.

# పుష్కర కాలం నాటికే... కొట్టుకుపోయిన పుష్కర ఘాట్

## - రూ 3.17 కోట్ల కాంక్రీట్ నిర్మాణం పనులు గోదావరిలో సమర్పణ





మంగపేట, ఏప్రిల్ 02(ప్రజాదర్బార్): గత టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 2015లో గోదావరి పుష్కరాల సమయంలో భక్తులకు శాశ్వత సౌకర్యాలు కల్పించాలనే సదుద్దేశంతో రూ. 3.17లు, కోట్లతో మంగపేట శివారులోని పోదుమూరు కాలనీ సమీపంలో గోదావరి వద్ద 320 మీటర్ల పొడవున నాలుగు స్టెప్పులు(మెట్లు)తో యుద్ధ ప్రతిపాదకన నిర్మాణం చేపట్టారు. నిర్మించిన ఐదు సంవత్సరాలకే ఈ ఘాట్ గోదావరి వరదల పోటుకు కోతకు గురై కొట్టుకపోవడం జరిగింది. ఆ కొట్టుకపోయిన ప్రదేశాలలో తిరిగి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో మరింత కనిపించకుండా కొట్టుకపోయింది. 2020 వరదల వలన కోతకు గురైన పుష్కర ఘాటు పూర్తిగా అనేకచోట్ల గండిపడి మాయమైపోయింది. మరిన్ని వరదల వలన ఉన్న పుష్కర ఘాటు మొత్తం గోదావరిలో కలిసిపోయింది. దీనికి తోడు అటువైపు వెళ్లే రోడ్డు పూర్తిగా వరదలకు కోతకు గురై కనిపించకుండా పోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత నాలుగు సంవత్సరాలుగా వరదల ఉధృతికి కొట్టుకపోగా తాజాగా ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల వలన నదులు ఉపనదులు వాగులు గొర్రెలు జలపాతాలు వంగడంతో ఉన్నవి మాయమైపోయింది. నెర్రలు బాసిన కాంక్రీట్ మెట్లు కనబడకుండా బోసిపోయి చూపరులకు ఆశ్చర్యం కల్పిస్తుంది. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన పుష్కర ఘాట్లు గోదావరి వరదల్లో కొట్టుక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు మాత్రం రాజుల సొమ్ము రాళ్లపాలైందని గత టిఆర్ఎస్ ప్రభుత్వ శీ తీరుపై ఈ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గోదావరికి కరకట్ట కట్టకుండా ఎలాంటి ప్రణాళిక లేకుండా నిర్మిస్తే కొట్టుకుంటుంటే ఏమైతది అని పలువురు గత ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతున్నారు. చూడముచ్చటగా ఉండే ఈ పుష్కర ఘాట్ మాయమైపోవడంతో పాటు 100 ఎకరాల సాగు భూములు గోదావరిలో పూర్తిగా మాయమైనాయి. మళ్లీ 2027 సంవత్సరంలో జూలై మాసంలో వచ్చే గోదావరి పుష్కరాలు ఎలా జరుగుతాయని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అనువైన ప్రాంతాలలో తిరిగి నూతన పుష్కర ఘాట్లను కోట్లు ఖర్చు చేసి నిర్మించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు పలుమార్లు సర్వేలు చేశారు. అంతేకాకుండా పుష్కర ఘాట్ ను ఏ ప్రాంతంలో నిర్మించాల ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రజలు పలు రకాలుగా పుష్కర్ ఘాటు వలానా ప్రాంతంలో నిర్మించాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఎక్కడ పుష్కర ఘాటు నిర్మించాలనే ఆలోచనలో పడ్డారు. కొందరు పాత పుష్కర ఘాట్ ప్రాంతంలోని పుష్కర ఘాటు నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తుండగా, అధికారులు మాత్రం నూతనంగా నిర్మిస్తున్న గోదావరి కరకట్ట నిర్మాణం ప్రదేశంలోనే కట్టాలనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిసింది. అయితే ఇంకా అధికారులు సంవత్సరం లోపులోనే నూతన పుష్కర ఘాటు నిర్మించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా మంగపేట కమలాపురం మధ్యలోనే గోదావరి పుష్కర ఘాటు నూతన గోదావరి కరకట్ట నిర్మాణ ప్రదేశం లోనే నిర్మిస్తే వ్యవసాయ మార్కెట్ గోడౌన్ లో నుంచి గోదావరి ఒడ్డున నుంచి పొదుమూరు మంగపేట రింగ్ రోడ్డు నుంచి రాకపోకలను సాగించాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని, మంగపేట లోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవాలయం, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం, శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలు ఉన్నాయని, పుష్కర భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు వేసి పితృదేవతలకు మొక్కులు చెల్లించుకుని ఈ దేవాలయాలలోనే దేవుళ్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే చాలా బాగుంటుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం ఇంతవరకు పుష్కర ఘాటు ఎక్కడ కట్టాలనే ఆలోచనలోనే ఉన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా శాశ్వతంగా పుష్కర ఘాటు ఉండే విధంగా నిర్మించి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని పలువురు మేధావి వర్గ ప్రజలు కోరుతున్నారు.



# కలం యోధుడు ఎడపల్లి నాగరాజు చిరస్మరణీయుడు

## జర్నలిజం వృత్తికి గౌరవం తెచ్చిన వ్యక్తి నాగరాజు

– కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : కలం యోధుడు ఎడపల్లి నాగరాజు మరణించి ఏడాదయిన సందర్భంగా వారి స్మృతులను గుర్తుచేసుకుంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, అభిమానులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ఆయన గత నలుబది సంవత్సరాలుగా జర్నలిస్టుగా, వీడియో జర్నలిస్టుగా సమాజానికి ఎనలేని సేవలు అందించారు. మరింత సేవలందించాలన్న సదుద్దేశంతో తానే 'నిలువుటద్దం' అనే పత్రికను 25 ఏళ్ల క్రితం ప్రారంభించారు. ఆ పత్రిక ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు సేవలు అందించారు. తన అనుభవంలో ఎంతోమంది సామాజిక స్పృహ గల వ్యక్తులను జర్నలిస్టులుగా తయారు చేశారు. వారు ఇప్పటికీ సమాజానికి నిస్వార్థంగా సేవలు అందిస్తూ పలువురుతో కొనియాడబడుతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. నాగరాజు అకాల మరణంతో కుటుంబ సభ్యులు నిరాశ, నిస్పృహలకు లోనయినప్పటికీ, ఆయన ఇంకా బ్రతికి ఉన్నాడన్న విధంగా సమాజాభివృద్ధికి కలంపట్టి సామాజిక స్పృహ కలిగిన జర్నలిస్టుగా మారిన వై. రమా నాగరాజు నిలువుటద్దం ద్వారా సమాజానికి



సేవలందిస్తూ అందరితో శభాష్ అనిపించుకోవడం గర్వకారణమేకాక నిలువుటద్దం పత్రికను యధావిధిగా కొనసాగిస్తున్నారని పలువురు కొనియాడారు. వృత్తినే దైవంగా భావించి జర్నలిజం వృత్తికి గౌరవం తెచ్చిన వ్యక్తి నాగరాజు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. నిలువుటద్దం నాగరాజు మరణించి నేటికీ సంవత్సరం అయిన సందర్భంగా గురువారం కుటుంబ సభ్యులు సంవత్సరీకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరై నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిగ్గు తేల్చడంలో పాత్రికేయ వృత్తికి గౌరవం తేవడంలో నాగరాజు ఎంతో నిబద్ధతతో వ్యవహరించారన్నారు వృత్తిలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ నాగరాజు ముందుకు సాగారన్నారు. చిరకాల మిత్రుని కోల్పోవడం బాధగా ఉందన్నారు కుటుంబ సభ్యులకు తాను, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం, పుష్ప రెడ్డి, గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాల్, కర్త నాగరాజు, ఫణిందర్, గోవిందు, రాజు, వాసులతో పాటు పత్రికా విలేకరులు విద్యా వెంకట్, రాజిరెడ్డి, గార్లపాటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# అప్పారెడ్డిపల్లి కొత్త చెరువు కబ్జా --

# అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ధర్నా

మాడ్గుల ఏప్రిల్ 2(ప్రజాదర్బార్)రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న కొత్త చెరువు ఆక్రమణలపై గ్రామస్తుల ఆగ్రహం ఉధృతమైంది. నీటిపారుదల చట్టాలను బేఖాతరు చేస్తూ సర్వే నంబర్ 168లో చేపట్టిన అక్రమ కార్యకలాపాలపై గతంలోనే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, గ్రామస్తులు గురువారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చెరువు పరిధిలో ఇరిగేషన్, వాల్టా,ప్రభుత్వ ఆస్తుల రక్షణ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ముఖ్యంగానీటిపారుదల చట్టాల ప్రకారం అలుగు నుంచి వచ్చే నాలాకు అడ్డంగా ఎలాంటి నిర్మాణాలు చేయకూడదనే నిబంధనను విస్మరిస్తూ పట్టాదారు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు.నాలా ద్వారా వచ్చే నీరు కాజ్వే మీదుగా అవతలికి వెళ్లకుండా మరోసారి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. నీటి ప్రవాహాన్ని అడ్డుకు నేలా భూమి ఎత్తును పెంచడం వల్ల సహజ ప్రవాహం పూర్తిగా దెబ్బతిందని నాలా పక్కన ఉన్న సుమారు 12 అడుగుల కట్టను ధ్వంసం చేయడం వల్ల చెరువు







భద్రతకు ముప్పు ఏర్పడిందని, ధ్వంసం చేసిన మట్టిని తిరిగి చెరువు పరిధిలోనే వేసి నీటి మార్గాలను మరింత అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.ఈ అక్రమాల కారణంగా వర్షాకాలంలో చెరువుకు నీటి నిల్వ తగ్గిపోవడం, సమీప వ్యవసాయ భూములకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆక్రమణ దారులపై అధికారులు చర్యలు తీసుకుని చెరువు ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వినయ్ సాగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లో తెలంగాణ బ్లాక్ వైస్ అధ్యక్షులు గోవింద్ శ్రీధర్, సిపిఎం నాయకులు జగన్, రమేష్, అంజయ్య, చంద్రయ్య, రాములు, మాజీ ఉపసర్పంచ్ ఉడతల యాదయ్యగౌడ్,, వార్డు సభ్యులు పులికంటి శ్రీను (టెస్లా) జంగయ్య, మల్లేష్, ఉడుతల సత్తయ్య, యాదగిరి, మాజీ వార్డు సభ్యులు పందుల మహేష్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో యువకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'వార్డు సభ':-

అయిజ ఏప్రిల్ 02, ( ప్రజా దర్బార్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సభల కార్యక్రమంలో భాగంగా, జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆదేశాల మేరకు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు సూచనలతో అధికారుల సమక్షంలో 8వ వార్డులో గురువారం ఘనంగా 'వార్డు సభ' నిర్వహించారు. వార్డు అభివృద్ధి – ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జరిగిన ఈ సభలో వార్డు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు కొత్త సీసీ రోడ్ల అవసరం గురించి విన్నవించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును పర్యవేక్షించాలని, అర్హులైన వారికి త్వరితగతిన పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.ప్రజల విన్నపాలపై అధికారులు





సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో వార్డులోని ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరిస్తామని వైస్ చైర్మన్ మాల నర్సింహులు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పెద్ద రెడ్డి, ఏఎన్ఎంలు కవిత, తిప్పమ్మ, ఆశా వర్కర్లు అలివేలమ్మ, పార్వతమ్మ, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, పొదుపు సంఘం లీడర్ ప్రమీల, మాజీ కౌన్సిలర్ నేశ వెంకటేష్, ఓలియా దాసరి వెంకటేష్, గాజుల వెంకటేష్, అశ్వ మారెప్ప, వీరేష్, రవి మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు ,

# ఘనంగా గంగమ్మ--మైసమ్మ ఆలయాల వార్షికోత్సవాలు

రాయికోడ్, ఏప్రిల్ 02 ( ప్రజా దర్బార్ ) మండల పరిధిలోని బొగులంపల్లి ప్రాజెక్టు కట్టపై నిర్మించిన గంగమ్మ, మైసమ్మ ఆలయాల వార్షికోత్సవాలను హస్నాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో అలంకరించారు. అనంతరం హస్నాబాద్, ఔరంగనగర్, నాగన్ పల్లి గ్రామాలకు చెందిన ముదిరాజ్ కులస్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవార్లను ప్రార్థించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలను జరిపించిన హనుమాన్ మాల ధారణ భక్తులు



బిబిపేట ( ఏప్రిల్ 02 ప్రజా దర్బార్) బీబీపేట్ మండల కేంద్రంలోని హై స్కూల్ వద్ద బాలంజనేయ స్వామి ఆలయంలో గురువారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ మాల ధారణ భక్తులు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిపించారు ఆలయాన్ని పూవులతో, మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి పంచామృత అభిషేకం, సింధూర పూజ, గణపతి, నవగ్రహ పూజ, ఆంజనేయ హోమం పూర్ణాహుతి నిర్వహించారు.పూజ అనంతరం మాసానిపల్లి చంద్రకళ పెరమాండ్లు భక్తులందరికీ పూర్తి అన్నదాతలుగా నిలువడమే కాకుండా వాతావరణ పర్యావరణాన్ని రక్షించడానికి అన్నదాన ప్రసాదంలో ఆకులతో తయారుచేసిన విస్తరాకులు పేపర్ గ్లాసుల వంటి వాటితో అన్నదాన కార్యక్రమం నిర్వచించడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ భక్తులు గ్రామ ప్రజలు భక్తులు అందరూ పాల్గొన్నారు

## జైనూర్లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మందిర పురోహితులు పండిత్ కులకర్ణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు సమర్పించారు. హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, వాహనాల ద్వారా కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరడం విశేషంగా నిలిచింది. మండలంలోని ఇతర హనుమాన్ మందిరాల్లో కూడా భక్తులు మొక్కులు తీర్చుకుంటూ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో మందిర కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హాలియా మున్సిపాలిటీలో వార్డు సభలు విజయవంతం

హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 02(ప్రజాదర్బార్):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా 2 ఏప్రిల్ 2026న హాలియా మున్సిపాలిటీ లోని 12 వార్డులలో వార్డు సభ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వార్డు సభలలో ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించడం, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించడం, మరియు ప్రగతి ప్రణాళిక కోసం వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి వాటిపై చర్చించటం, పారదర్శకత, జవాబుదారీతనం, సమ్మిళితత్వాన్ని నిర్ధారించడం, మొదటి దశలో అనగా పారిశుద్ధ్యం తోపాటు పెండింగ్ ఫైళ్ళ పరిష్కారం వంటి విజయాలను ప్రజలకు వివరించడం జరిగింది. మొదటగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం తో ప్రారంభించి,తద నంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. వార్డు సభ స్థానిక వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వివిధ ప్రభుత్వ పథకాలు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు మొదలైన వాటి గురించి వార్డు సభ్యులకు వివరించి లబ్ధిదారుల అభిప్రాయాలను, అనుభవాలు, వార్డు సమస్యలు పరిష్కారాలపై చర్చ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు సభను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అందిస్తున్న ప్రభుత్వ పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలను ప్రారంభించిందని తెలియజేస్తూ అందులో భాగంగా 1.పేదలకు భద్రత కల్పించే ముఖ్యమైన పథకం ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి తెలియజేస్తూ 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల కుటుంబ పెద్ద సహజ మరణం జరిగితే 2 లక్షల వరకు భీమా, ప్రమాదవశాత్తు మరణం జరిగితే 5 లక్షల వరకు భీమా వర్తిస్తుందని తెలియజేశారు. 2.తెలంగాణ ఆల్పాహార పథకంలో భాగంగా 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రీ - ప్రైమరీ అంగన్వాడి నుండి ఇంటర్మీడియట్




వరకు పోషకాలతో కూడిన అల్పాహారం అందించే పథకాన్ని ప్రారంభించింది అని తెలియజేశారు. హాలియా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గృహ జ్యోతి, మహాలక్ష్మి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొం దినటువంటి విషయాలు, తెలంగాణ రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ పైలెట్ ప్రాజెక్టుగా అనుముల గ్రామాన్ని ఎంపిక చేసిన విషయాన్ని ప్రజలకు తెలియజేయడం జరిగింది. హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు , కుందూరు వెంకటరెడ్డి , కడమంచి ప్రమీల శ్రీను , చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ , బొంగరాల ఏసు రాజు, గౌహర్ జబీన్ మజహర్ , చెరుపల్లి ముత్యాలు , పిల్లి చంద్రకళ ఆంజనేయులు , దీపావత్ ప్రసాద్ బాబు , ఎడవల్లి మేరి రంజిత్ , మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పుర ప్రముఖులు, వార్డు ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

## జైనూర్ మండలంలో ప్రజా పాలన గ్రామసభలు విజయవంతం

## ప్రజా సమస్యలపై చురుకైన చర్చలు, వెంటనే తీర్మానాలు

జైనూర్,ప్రజా దర్బార్ న్యూస్ ఏప్రిల్ 2: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామసభలు మండలంలో ఉత్సాహంగా నిర్వహించారు. జైనూర్ మేజర్ గ్రామపంచాయతితో పాటు గూడమామడ సహా అన్ని గ్రామపంచాయతిల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈ సమావేశాల్లో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లోని తాగునీటి, రహదారి వంటి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. వచ్చిన సమస్యలపై వెంటనే తీర్మానాలు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. జై నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్ ప్రజలను ఉద్దేశించి, మహిళా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలైన నేరుగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో జైనూర్ ఎంపి డివో సుధాకర్




రెడ్డి, తహసిల్దార్ ఆడ బీర్షావ్, మండల పంచాయతీ అధికారి భుక్య శశికుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మోహన్, ఐకేపీ ఏపీఎం శ్రీకాంత్, జైనూర్ ఐఓ ఆనందరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి, పంచాయతీ కార్యదర్శులు,ఐకేపీ సిబ్బంది,సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి

వేములపల్లి ఏప్రిల్ 2 (ప్రజా దర్బార్):- లక్ష్మీదేవి గూడెం వివో ఏ కు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మీదేవి గూడెం మహిళా సంఘం లీడర్లు పై అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ కు తాళం వేసి అధికారులు నిర్బంధించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలల సంధి అవినీతికి పాల్పడుతున్న ముత్యాల సరిత వివో ఏ ను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా మా గోడును వినకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలవడానికి మేము వెళ్లే లీడర్లు లేకుండానే వివోఏగా సరితను ఎన్నుకున్నట్లు తీర్మానాన్ని రూపొందించారు. అధికార పార్టీకి చెందిన సరితకు స్థానిక సర్పంచ్ భరతు వెలుగు ఎంప్లాయ్ సిసి గోపి అండగా ఉంటూ మహిళా సంఘాలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎంపీడీవో జితేందర్ రెడ్డి వచ్చి మహిళలకు వచ్చే సోమవారం రోజున మహిళా సంఘాలకు మీటింగ్ పెట్టి ఓటింగ్ పద్ధతిలోనే వివోఏను తొలగించి తీర్మానం చేస్తారని సర్ది చెప్పడంతో తాళం తీశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

### - ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువయ్యేలా గ్రామసభల నిర్వహణ

బూర్గంపాడు ప్రజాదర్బార్ ఏప్రిల్ 02(ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరువ అయ్యేలా చూడాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి సుధీర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అయినా ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, సన్న వడ్లకు బోనస్, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామ




పంచాయతీలలో అర్హులైన లబ్ధిదారులకు అందాయని ఆయన అన్నారు. మండలంలోని ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే సంబంధిత గ్రామపంచాయతీలలో గ్రామాలలో గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి,ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి భవాని, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామి 25 వ వార్షికోత్సవం



మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 2 :-మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆనేపురం నాగేంద్ర స్వామి 25వ వార్షికోత్సవాన్ని ఈనెల ఏడవ తేదీన మంగళవారం నిర్వహిస్తున్నట్లు నాగేంద్ర స్వామి ఆలయ చైర్మన్ గుగులోత్ అమ్మనాయక్ తెలిపారు. ఈ వేడుకలను గత 24 సంవత్సరాల నుండి నిర్వహిస్తు న్నామని అన్నారు. ఆ స్వామికి హోమం నిర్వహించిన అనంతరం భక్తులంతా ఆలయంలో గోక్షీరాభిషేకం పంచామృతం అభిషేకం పాలు పసుపు కుంకుమలతో వచ్చి పూజలు శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహిస్తారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయాలో పుష్పాలతో అలంకరించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తారు. అలాగే లోక కళ్యాణార్థం పూజలు నిర్వహిస్తామని దేవాలయ అర్చకులు బైరోజు బిక్షమాచారి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామి వార్షికోత్సవ ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి

పుల్కల్,ఏప్రిల్02(ప్రజాదర్బార్)పుల్కల్ మండల కేంద్రనికి చెందిన పొట్టి పల్లి మంజుల శ్రీనివాస్ దంపతుల కుమార్తె అయిన మాధవి. అందోల్ మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ తో అందోల్ మండలం కంసాన్పల్లి గ్రామంలో వివాహం జరిగింది ఇట్టి వివాహానికి పుల్కల్ గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి. ప్రత్యేకంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పుస్తెమెట్టలను వధువు తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావణ్య- కృష్ణారెడ్డి గ్రామంలో నీ ఆడబిడ్డల వివాహాలకు తమ వంతు సహాయం కింద పుస్తెమెట్టలను అందజేస్తామన్నారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క అమినీ నెరవేరుస్తామ న్నారు. అందులో భాగంగా నే ఇట్టి వివాహానికి హాజరై నవవధువులను ఆశీర్వదించి పుస్తెమెట్టలను అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్. ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్. వార్డు మెంబర్ మన్నె రాములు. గ్రామ పెద్దలు. మన్నే బుచ్చం. పవన్. దిగంబర్. తదితరులు పాల్గొన్నారు



## ఐటీసీ చర్చలకు రాకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తాం




బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 2:కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించే విషయంలో ఐటీసీ యాజమాన్యం చర్చలకు రాకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు డిమాండ్ చేశారు. గురువారం రిలేనిరాహారదీక్షలు 8వ రోజుకు చేరుకోవడంతో దీక్షల్లో కడారి జయరాం, రేవల్లి చంద్రశేఖర్, బొక్కా సత్యనారాయణ, అలుగోలు నాగరాజు, ముళ్లపూడి వెంకటసత్యనారాయణ, వెలిశెట్టి సత్యనారాయణ, మిట్టకంటి రవీంద్రారెడ్డి, మోతుకూరు ముత్యాలరావు, బూరయ్య వెంకటేశ్వర్లు పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పంద కాలం పూర్తయినా సమస్యలు మాత్రం ఇంకా అలాగే ఉన్నాయని, 14వ వేతన ఒప్పందం జేఏసీతో కలిసి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు కార్మికులకు అవసరమైన అన్ని డిమాండ్లు న్యాయబద్ధంగా అడుగుతున్నా యాజమాన్యం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, కార్మికులకు చర్చలకు రాకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు ఆకిని సర్వేశ్వరరావు, ఈతకోటి జాన్సన్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మిరియాల రాములతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ జలగం సోమయ్యకు జోహార్లు
## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



మునగాల, ఏప్రిల్ 02 (ప్రజాదర్బార్) నేలమర్రి మాజీ సర్పంచ్ జలగం సోమయ్య కమ్యూనిస్టు పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు జీవించారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో జలగం సోమయ్య అంతిమయాత్రలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాల్గొని వారి పార్థివ దేహానికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జలగం సోమయ్య అలియాస్ సుందరయ్యగా పిలువబడిన సోమయ్య నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా నాయకత్వాన్ని వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కొరకు నిత్యం పోరాటం చేసేవారని అన్నారు. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గీసే వాడి కి చెట్టు కావాలని దున్నేవానికి భూమి కావాలని నమ్మిన సిద్ధాంతం కొరకు ఆయన బ్రతికే వారని అన్నారు. ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన ప్రతి ఉద్యమంలో సోమయ్య తనకంటూ ఒక ప్రత్యేకత ఉందన్నారు. 2018 సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది ఊరు అభివృద్ధి కొరకు నీతి నిజాయితీగా నిలిచారని అన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పేదల పక్షాన నికరంగా నిలబడిన కామ్రేడ్ అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వేల్పుల వెంకన్న, చిరపుంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బట్టిపెల్లి సుందరయ్య, కొంపెల్లి కోటయ్య, బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర మంగమ్మ, తదితరులు అంతిమయాత్రలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం పాలకవర్గం కలిసి పని చేయాలి - సీపీఐ(ఎం)



కారేపల్లి,ప్రజాదర్బార్ ఎప్రిల్2 ప్రజాపాలన 99 రోజుల ప్రజాప్రణాళిక గ్రామసభలలో వచ్చిన ప్రజాఫిర్యాదులపై పంచాయతీ పాలకవర్గం జవాబుదారిగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు కోరారు.గురువారం సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పంచాయతీలో సమస్యల పరిష్కారం కోసంపాలకవర్గం కలిసి పనిచేసి ప్రజామన్నలను పొందాలని సూచించారు. సింగరేణి గ్రామంలో సర్వేనెంబర్ 38 కబ్జాకి గురికాకుండా హద్దులు నిర్ణయించాలని, బీసీ హాస్టల్ ఎస్ఎం హాస్టల్ కు సొంత భవనం నిర్మాణం చేపట్టాలని, కారేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్ షెల్టర్ ఏర్పాటు తో పాటు నిర్మాణం పూర్తయిన ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.కస్తూరిబా,మోడల్ స్కూల్, ప్రైమరీ స్కూల్, గవర్నమెంట్ హాస్పటల్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు వర్షాలకు మునకకు గురవుతున్నాయని వాటికి గుట్టకిందగుంపు గుట్ట వద్ద గోదాం నిర్మాణం సందర్భంగా తీసే మట్టిని వినియోగించాలని సూచించారు. గత ప్రజా పాలన గ్రామసభలో 400 మంది ఇందిరమ్మ ఇల్లు అర్హులుగా గుర్తించారని వారిలో కేవలం 75 మందికి మాత్రమే ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎల్ మండల కేంద్రంలో రైల్వే లైన్ కోసం ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు. కోతులు వీధికుక్కలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కోల్ మైన్స్ సంస్థ నుండి సింగరేణి పంచాయతీకి అభివృద్ధి నిధులు తీసుకువచ్చేలా పాలకమండలి కృషి జరపాలని కోరారు. హిందూ దళిత స్మశాన వాటిక హద్దులు నిర్ణయించాలని, వేసవికాలం ప్రారంభమైనందున నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తు చేసుకున్న భూమిలేని పేదలు అందరికీ ఏడాది రూ. 12వేలు ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ 500 సబ్సిడీ వినియోగదారుల అకౌంట్లో జమ కావడం లేదు వాటిని జమ చేయాలని దానికి పాలకవర్గం ప్రభుత్వానికి తీర్మానం ద్వారా కోరాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన వారికి ఎన్ఆర్ఈజీఎస్ నుండి రావలసిన రూ 60 వేల బిల్లు వెంటనే చెల్లించాలని కోరారు.

# కొత్తగా మంజూరైన రైల్వే లైన్లలో కొల్లాపూర్ ప్రాంతానికి తీవ్ర అన్యాయం

## - అయినా నోరు మెదపని ప్రజా ప్రతినిధులు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ విమర్శ



ఏప్రిల్ 2 ప్రజాదర్బార్ పెద్దకొత్తపల్లి... కొల్లాపూర్.... న్యూస్....2 దశాబ్దాలుగా కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న జడ్చర్ల ఓయ కొల్లాపూర్ రైల్వే లైను విషయంలో మరో మారు కొల్లాపూర్ ప్రాంతానికి తీవ్ర నిరాశ అన్యాయం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రైల్వే లైన్లో గద్వాల్ డోర్నకల్ రైల్వే లైన్లు మంజూరు అయ్యాయి కానీ అంతకంటే ముందు నుండి ఇక్కడి ప్రజల ఆకాంక్ష అయిన ఈ ప్రాంత అభివృద్ధికి అత్యంత అవసరం అయిన జడ్చర్ల నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మీదిగా నంద్యాల రైల్వే లైన్ మంజూరు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ నేనిక్కడ నిర్వహించిన ప్రెస్ మీట్ లో విమర్శించారు 1970 దర్శకంలోనే ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు అగ్ర నాయకులు కామ్రేడ్ కటికనేని గోపాలరావు వారి సొంత పైసలతో జడ్చర్ల నంద్యాల రైల్వే ఇప్పుడు ఉన్నటువంటి మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై సర్వేలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు ఆ రోజు నుంచి ఇప్పటివరకు కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక నాయకుడు వచ్చి కొల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ తీసుకొస్తామని కబుర్లు చెబుతున్నారు ఎన్నికల తర్వాత వారి జాడే కనపడదు అన్నారు ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ ప్రాంతంలో ఒక కొత్త రైల్వే లైన్ వస్తే అందులో మొదటి ప్రాధాన్యత జడ్చర్ల నుండి కొల్లాపూర్ మీదుగా వెళ్లే నంద్యాల రైల్వే కావాలని అలా కాకుండా గద్వాల్ టు డోర్నకల్ రైల్వే లైన్ తీసుకురావడం కొల్లాపూర్ కి తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున ఈ ప్రాంత ప్రజలకు మోసం చేస్తుంటే ఇక్కడున్న ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పార్లమెంటు సభ్యులు మల్లు రవి గారు ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అర్థం కావడం లేదు తక్షణమే ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా జడ్చర్ల నంద్యాల రైల్వే కి సంబంధించి మంజూరు ని తీసుకురావాలని లేనివక్షంలో మీరే ముందుండి ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు అలా లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని ఆయన హెచ్చరించారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం జరుగుతున్నటువంటి పోరాటంలో రాజకీయాలకు అతీతంగా యువత మేధావులు విద్యార్థి యువకులు పాల్గొన్నారు త్వరలోనే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుంచి సరైన రీతిలో స్పందన రాకపోతే పోరాట ప్రణాళికను ప్రకటించి ఉద్యమాలు ప్రారంభిస్తామని ఫయాజ్ తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్ ఇందిరా మండల కార్యదర్శి తుమ్మల శివుడు కోడేరు మండల కార్యదర్శి తప్పేట కిరణ్ కుమార్ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణ నాయకులు చేపల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా పాలన



ప్రజా ధర్బార్ నవాబుపేట్ (ఏప్రిల్ 02) న్యూస్ : ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందనినవాబుపేట మండల పరిధిలోని మైతప్కాన్ గూడ , ఎల్లకొండ, చిటిగిద్ద, పూలపల్లి పులుమామిడి గ్రామాల్లో సర్పంచులు దుర్గయ్య, కొండయ్య గౌడ్, శ్రీధర్ రావు, భాగ్యలక్ష్మిమహేందర్ రెడ్డి దాన నర్సీములు తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. . గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని గ్రామపంచాయతీ కార్మికులను కోరారు. గ్రామ అభివృద్ధి కి కట్టుబడి వున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

హుస్నాబాద్ ఏప్రిల్ 2 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు దొరలు భూస్వాములు జమీందార్లు ఆగడాలను ఎదురొడ్డి నిలిచిన గొప్ప వీరుడు మొగల్ చక్రవర్తులను ఓడించి గోల్కొండ ను ఏలిన బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులు కూడా రాజ్యాలు ఏలగలరు ప్రజలకు అనువైన పరిపాల అందించగలరని నిరూపించిన గొప్ప పోరాట సంస్కర్త చత్రపతి శివాజీకి సమకాలీకుడు కొనియాడారు ు పాపన్న గౌడ్ చరిత్రను అగ్రవర్ణాలు భావితరాలకు తెలియకుండా తొక్కి పెట్టారని వాపోయారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు పల్లి శ్రీనివాస్ గారు ఉప సర్పంచ్ శ్రీధర్ సిపిఐ నాయకులు మాడిశెట్టి శ్రీధర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాతాళ శ్యా సుందర గౌడ్ వార్డు మెంబర్ నర్మెట కనకయ్య రాచపల్లి శ్రీనివాస్ బత్తిని ఎల్లయ్య గౌడ్ బత్తిని రాజు జోగిని శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలి.

## - తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.



సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి:బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ 317 వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రత్నాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలా లేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్ష నియమన్నారు. 12 మందితో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12,000 మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, ప్రతీక అన్నారు.పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు. తెలంగాణ ప్రాంతాలలోనీ అన్ని 33 జిల్లా కేంద్రాలలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పడంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి పేర్కొన్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలంలో ఉద్యానవనం కూడా నిర్మించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్. రాష్ట్ర కోశాధికారి పాల సైదులు రాష్ట్ర సహాయ కార్యదర్శి బుడిగ నవీన్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషనాయక్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి బానోతు జానీ నాయకు కొత్తపల్లి వెంకన్న పట్టేటి కిరణ్ శ్రీనివాస్ రెడ్డి రాపర్తి జానయ్య శ్యామ్ సారగండ్ల కోటేషూ తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

# పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి : కలెక్టర్ కుష్బూ గుప్తా





(ప్రజాదర్బార్/మహబూబునగర్)సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కలెక్టర్ కుష్బూ గుప్తా సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోరాట యాత్ర యోధుడు పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదిరించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన రసాయన పురుగుమందు పారాక్వా టు, దాని ఉత్పత్తుల/ఫార్ములేషన్ల వినియోగాన్ని నిషేధించిన ప్రభుత్వం



(ప్రజాదర్బార్/మహబూబునగర్)రాష్ట్రంలో ప్రమాద కరమైన రసాయన పురుగుమందు ఆయన ప్యారాట్వాడ్ (జ్ఞుఖుతీఖునబఖ్) అలాగే దాని ఉత్పత్తులు/ఫార్ములేషన్ల వినియోగం వల్ల మనుషులు, జంతువులకు హానికర ప్రభావాలు ఉన్నాయని వివిధ నివేదికలు సూచించిన కారణంగా వాటి వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిందని మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ తెలిపారు.

ఈ నేపథ్యంలో ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్ 1968 ప్రకారం ప్రభుత్వ అధికారాలను వినియో గించి ఈ క్రింద జారి ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాడ్ మరియు దాని ఉత్పత్తుల అమ్మకం, నిల్వ ,పంపిణీ, తయారీ, వినియోగం దక్షిణ ప్రభావంతో 60 రోజులపాటు పూర్తిగా నిషేధించబడిం దని ఆయన తెలిపారు. ఈ ఆదేశాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. తక్షణ ప్రభావంతో 60 రోజులపాటు పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. ఈ ఆదేశాలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తారని తెలిపారు. రైతులు, వ్యాపారులు, సంబంధిత వర్గాలు ఈ నిషేధ ఉత్తర్వులను గౌరవించి ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని ప్రభుత్వం సూచించినట్లు ఆయన తెలిపారు.

### పెద్దమ్మ తల్లి ప్రజలందరూ

# సుఖ సంతోషాలతో ఉండేవిధంగా చూడాలి

## పెద్దమ్మ తల్లి పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు, - ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్ జిల్లా , ప్రజా దర్బార్ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'కాట్రపల్లి' గ్రామంలోముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం లి"పెద్దమ్మ తల్లి పండుగ ను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, ముదిరాజ్ కులస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి దయాకర్ రావు, ా== ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఇచ్చిన హామీ ప్రకారం ా== ఫౌండేషన్ చైర్మన్ 100,000 రూపాయలు అందించారు. పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి దీ=ా పార్టీకి ఉన్న రాజ్యసభ సభ్యుడు, ఎమ్మెల్సీ నిధులు అవసరం అయితే అందిస్తానని మాజీ మంత్రి దయాకర్ రావు హామీ ఇచ్చారు. లక్ష రూపాయలు అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి, ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు మాజీ మంత్రి దయాకర్ రావు అభినందించారు. దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల సహాయాన్ని అందించిన శ్రీనివాస్ రెడ్డిని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దమ్మతల్లి పండుగలు పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## - గ్రామ సమస్యలను మా దృష్టికి తీసుకురండి ఉపసర్పంచ్ భరత్



షాబాద్, మార్చి 2 (ప్రజాదర్బార్)గ్రామంలోని సమస్యలను సంబంధిత వార్డు సభ్యులకు తెలియజేసి తమ వద్దకు తీసుకురావాలని కుమ్మరిగూడ ఉప సర్పంచ్ భరత్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ సమస్యలను వ్యక్తిగతంగా చెప్పుకోవడం కాకుండా అధికారికంగా తెలియజేస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ సభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని, సభకు వచ్చినప్పుడే సమస్యలను నేరుగా వెల్లడించే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. గత రెండు నెలల్లో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఇంకా అవసరమైన అభివృద్ధి పనుల గురించి తెలియజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ పాలకవర్గ సమావేశాలకు వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరవ్వాలని భరత్ తెలిపారు. గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు కూడా హాజరు కావాలని గ్రామ ప్రత్యేక అధికారి వీరా సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మాజీ సర్పంచ్ కేతన రమేష్ యాదవ్, వార్డు సభ్యులు దేశమాల యాదయ్య, మహేందర్, ఆంధ్రమ్మ, నవీన్, చంద్రశేఖర్, వసంత, శివనీల, జయలక్ష్మి తదితరులు, గ్రామ పెద్దలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 2, (ప్రజాదర్బార్): మౌలాలిలో హనుమాన్ జయంతి ఉత్సవా లను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు శివ ఆధ్వర్యంలో హనుమాన్ ర్యాలీ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మౌలాలి బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల లక్ష్మణ్ గౌడ్, గాయత్రి నగర్ అధ్య క్షులు కట్టేధర్ మహేష్, గాంధీనగర్ అధ్యక్షు లు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి, సంగమేశ్వర్, రమేష్ గుప్తా,ఎరుపుల వెంకటే ష్, ఎరుపుల మదన్, సత్యనారాయణ, భాస్కర్, జంగన్న, సాయి తదితరులు హజరై హనుమాన్ చిత్రపటానికి పూజలు చేశారు



# 2025-26 ఆర్థిక సంవత్సరంలో వివిధ విభాగాలలో అత్యుత్తమ పనికిరును నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే

**- 2025-26 ఆర్థిక సంవత్సరంలో 286.44 మిలియన్ ఇలా ప్రయాణికులను రవాణా చేసింది- ఈ జోన్ గత ఆర్థిక సంవత్సరంలో సరుకు రావణ ఆదాయం ద్వారా 13,575 కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించింది-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ**






(ప్రజాదర్బార్/హైదరాబాద్) 2025-26 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే వివిధ విభాగాలలో అత్యుత్తమ తని తీరును చేసిందని దక్షిణ మధ్య రైల్వే జన రల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా 286.44 మిలియన్ల ప్రయాణికులను చేసిందన్నారు. అలాగే ఈ జోన్ గత ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా ద్వారా 13,575 కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించిందని అన్నారు. గురువారం ఆయన సికింద్రాబాద్ రైల్ నిలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత సంవత్సర కాలంలో ఈ జోన్ వివిధ విభాగాలలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసిందని, ఇది జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించడానికి దారి తీసింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి గాను దక్షిణ మధ్య రైల్వేకు కేటాయించిన బడ్జెట్ గ్రాండ్ 13.026 కోట్లు కాగా, గత సంవత్సరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన బడ్జెట్ కేటాయింపు 11,012 కోట్ల రూపాయలు అని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పూజిస్తే 18.3 శాతం పెరుగుదల అని అన్నారు. ఇంకా 2025-26 సంవత్సరంలో జూన్ నమోదు చేసిన అద్భుతం పనితీరు వివరాలను జనరల్ మేనేజర్ మీడియాకు వివరించారు.

- సరుకు రవాణా:

దక్షిణ మధ్య రైల్వే ఈ ఆర్థిక సంవత్సరంలో 147.871 మిలియన్ టన్నుల సరుకు రవణాను (అరిగినేటింగ్ ఫ్రైట్ ట్రాఫిక్) చేపట్టింది. ఇది ఈ జోన్ చరిత్రలోనే అతి ఉత్తమం అన్నారు. ఇంతకుముందు 2024-25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన అత్యధిక 144.142 మిలియన్ టన్నులు. - దక్షిణ మధ్య రైల్వే, సరుకు రవాణా ద్వారా 13,575 రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. ఏదైనా ఒక హార్దిక సంవత్సరంలో ఈ జోన్ సాధించిన అత్యధిక సరుకు రావడానికి ఇదే కారణం విశేషం. ఇంతకుముందు అత్యుత్తమ రికార్డుగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 13,535 కోట్లకు రూపాయలు నమోదు అయ్యిందన్నారు. - 38.04 మిలియన్ టన్నుల సిమెంటు, 19.83 మిలియన్ టన్నుల క్లింకర్,8.82 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం లోడింగ్ లు, ఇప్పటివరకు నమోదైన అత్యధిక లోడింగ్ గా రికార్డు అయ్యాయి.

ప్రయాణికుల రవాణా:- ప్రయాణికుల రవాణా విభాగంలో 6235.37 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది జోన్ ప్రారంభమైనప్పటి నుండి నమోదు చేసిన అత్యధిక ప్రయాణికుల ఆదాయం. ఇంతకుముందు అత్యుత్తమ ఆదాయం 2024-25 సంవత్సరంలో ట 5,714.83 కోట్ల రూపాయలుగా ఉంది. 2024-25 సంవత్సరంలో 263.36 మిలియన్లకు పోలిస్తే, 2025-26 సంవత్సరంలో జోన్ 286.44 మిలియన్ల ప్రయాణికులను రవాణా చేసింది.

- 2024-25 సంవత్సరంలో 3,495 రైళ్లతో పోలిస్తే, ఈ సంవత్సరం లో 3,791 ప్రత్యేక రైళ్లను నడిపారు.

- 2025-26 సంవత్సరంలో, 197 రైళ్లకు 276 కోచ్ లను జోడించగా, 59 రైళ్లలో ఎల్.హెచ్.బి లను ప్రవేశపెట్టారు. అదే సమయంలో, 13 రైళ్ల ప్రయాణ వేగాన్ని పెంచడం ద్వారా 2988 నిమిషాల సమయాన్ని అలా చేయడం జరిగింది.

స్థూల ఆదాయం:- దక్షిణ మధ్య రైల్వే 21,211.92 కోట్ల స్థూల అర్జిత ఆదాయాన్ని నమోదు చేసింది, ఇది జోన్ ప్రారంభమైనప్పటి నుండి సాధించిన అత్యధిక ఆర్జిత ఆదాయం. 2024.25 సంవత్సరంలో నమోదైన 20,569.35 ఓట్ల రూపాయల మనుపటి అతి సమస్యతో పోలిస్తే ఇది 3 శాతం అధికం.

టికెట్ తనిఖీ:- ద్వారా 232.6 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది జోన్ ప్రారంభమైనప్పటి నుండి సాధించిన అత్యధిక ఆదాయం. గత సంవత్సరం ఇది 184.24 కోట్లు, బాగా 2023-24 లో మునుపటి అత్యుత్తమ స్థాయి 220.85 ఓట్లుగా నమోదయింది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి: - దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 194.57 కిలోమీటర్ల ట్రాక్ అదనంగా చేర్చబడింది. ఇందులో భాగంగా, 35.93 కిలోమీటర్ల మేర కొత్త లైన్లు, 78.872 కిలోమీటర్ల మేరలింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో, దక్షిణ మధ్య రైల్వే నెట్వర్క్ కు 194.57 కిలోమీటర్ల ట్రాక్ జోడించబడింది. దక్షిణ మధ్య రైల్వే 2025.26 సంవత్సరంలో 325 కిలోమీటర్ల ట్రాక్ విద్యుదీకరణను పూర్తిచేసింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్లో పునరాభివృద్ధి:

లిసమగ్ర స్టేషన్ల కొనరాభివృద్ధి ద్వారా ప్రయాణికులను మెరుగుపరచడానికి భారతీయ రైల్వే ఒక భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకం కింద, దక్షిణ మధ్య రైల్వే 6000 కోట్లకు పైగా ఖర్చుతో 119 రైల్వే స్టేషన్లో నర అభివృద్ధి పనులను చేపడుతోంది. ఇందులో సుమారు 2,900 కోట్ల పోతే పట్టిన 11 ప్రధాన స్టేషన్లో పునర్ అభివృద్ధి పనులు కూడా ఉన్నాయి.

- మొత్తం 119 అమృత్ స్టేషన్లో, 40 దేశంలో తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వస్తాయి. వరంగల్, బేగంపేట, కరీంనగర్ అనే మూడు స్టేషన్లో ఇప్పటికే ప్రారంభించబడ్డాయి. కాగా మరో 5 స్టేషన్ల పనులు తుది దశకు చేరుకున్నాయి.

ఇతర ప్రధాన విజయాలు:

-దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరంలో, 479 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ను ప్రారంభించింది. ఇది నిర్దేశించిన 357 కిలోమీటర్ల లక్ష్యం కంటే ఎక్కువ.

లితక్షణ వ్యవస్థ 4.0 ఏర్పాటు వేగంగా ముందుకు సాగుతోంది. 2025-26 సంవత్సరంలో 402 కిలోమీటర్ల లక్ష్యాన్ని అధిగమించి 486 రూ కిలోమీటర్ల మేర స్థాపించడం జరిగింది. -2025-26 సంవత్సరంలో ఆర్.యు.బీ.లు, ఆర్. ఓ.బి. లు నిర్మించడం దారి మళ్లించడం ద్వారా 65 ఇబ్బందితో కూడిన ఎల్.సి గేట్లు తొలగించబడ్డాయి. 12 ప్రదేశాలలో ఎల్సి గేట్లను ఇంటర్ లాకింగ్ చేయగా, 18 ప్రదేశాలలో స్లైడింగ్ బూమ్ లు ఏర్పాటు చేయబడ్డాయి. -2025-26 అవసరం 72 రోడ్డు అండర్ బ్రిడ్జిలు అలాగే 27 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు నిర్మించబడ్డాయి. -ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే అత్యధికంగా 650.30 ఓట్ల స్క్రాప్ అమ్మకాలను నమోదు చేసింది. ఇది రైల్వే బోర్ డు లక్ష్యమైన 510 కోట్ల కంటే ఎక్కువ-ఈ జోన్ 2025-26 సంవత్సరంలో 40 లిఫ్టులు, 25 ఎస్కలేటర్లు ఏర్పాటు చేసింది-2025-26 సముద్రంలో 10.74 మెగావాట్ల సౌర విద్యుత్ త్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. సంవత్సరానికి 13.2 ఓట్ల రూపాయల ఆదా అవుతుంది-గత సంవత్సరం 2025-26 లో 37 సేవా భవనాలకు శూన్య/శూన్య ప్లస్ లేబుల్ లు కూడా పొందింది. శూన్య/శూన్య ప్లస్ లేబులింగ్ సర్టిఫికేషన్ నికర విద్యుత్ ఎగుమతి, నికర విద్యుత్తు దిగుమతికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువ గా ఉన్న భవనాలకు ఇవ్వబడుతుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వివరించారు.

# అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినిలకు స్కాలర్ షిప్ లు మంజూరు

గద్వాల ఏప్రిల్2 ప్రజాదర్బార్:ఉన్నత విద్యలో బాలికలను ప్రోత్సహించడానికి అజీమ్ ప్రేమ్జీ ఫౌండేషన్ ప్రత్యేక స్కాలర్షిప్ పథకాన్ని ప్రారంభించిందని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. మీనాక్షి అన్నారు. 2025-2026 సంవత్సరానికి అజీజ్ ప్రేమ్ జీ స్కాలర్ షిప్ కు దరఖాస్తు చేసుకున్న 11 మంది విద్యార్థినిలకు స్కాలర్ షిప్ లు మంజూరయిన సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థనిలను అభినందించారు. నైపుణ్యం కలిగిన యువతీ,యువకులు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం 15 వేల మందికి అజీం ప్రేమ్ జీ ఫౌండేషన్ స్కాలర్షిప్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది అని అన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా విద్యార్థులకు, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ స్కాలర్షిప్



ఎంతగానో తోడ్పడుతుంది అని పేర్కొన్నారు. అజీజ్ ప్రేమ్ జీ ట్రస్టు ప్రతీ సంవత్సరం 15 వేల మందికి స్కాలర్షిప్పు అందిస్తోందని, ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన మహిళా విద్యార్థినులకు ఉన్నత విద్యను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు మాత్రమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.

# రాయలపాడు స్క్రాప్ డిపో రికార్డ్ స్థాయిలో 113.29 ఓట్ల రూపాయల ఆదాయం

**- దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రాయనపాడు స్క్రాప్ డిపో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 108 కోట్ల రూపాయల లక్ష్యాన్ని పరిగమించి, 113.29 కోట్ల రూపాయల ఆదాయాన్ని నమోదు చేసింది.**





(ప్రజాదర్బార్/ విజయవాడ ) దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రాయలపాడు స్క్రాప్ డిపో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 108 కోట్ల రూపాయల లక్ష్యాన్ని అధిగమించి, విశేషంగా 113.29 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆదాయాన్ని సాధించింది. ఇది వరుసగా మూడవ సంవత్సరం గా 100 కోట్ల మైలురాయిని అధిగమించిన ఘనత. దక్షిణ మధ్య రైల్వే ఈ విజయాన్ని సాధించిన మొదటి డిపోగా నిలిచింది. అదనంగా దక్షిణ మధ్య రైల్వే, రైల్వే బోర్డు జోనల్ స్క్రాప్ అమ్మకాల లక్ష్యం 510 కోట్ల స్క్రాప్ విక్రయ లక్ష్యాన్ని అధిగమించి, 650.28 కోట్ల రికార్డు స్థాయి ఆదాయాన్ని సాధించింది. 25.03.2026 నాడు పి.సి.ఎం.ఎం/ఎస్.సి తన పరిశీలన సందర్భంగా, ఈ విజయానికి గాను ఎ.ఎ. జఎఎ ఆర్.సి. మీనా , స్క్రాప్ డిపో సిబ్బందిని అభినందించారు. ఈ విజయానికి సిబ్బంది కృషి, సమన్వయం అలాగే సమర్థవంతమైన వనరుల వినియోగం కారణం అని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, స్క్రాప్ డిపో అండ్ ఎం అండ్ జి డిపోలకు పురస్కారాలు ప్రకటించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే పట్టణ ప్రణాళిక

## జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్02(ప్రజాదర్బార్) ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నారు. గురువారం నాడు వికారాబాద్ మున్సిపల్ లోని 17వ వార్డు మధు కాలనీ నందు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ప్రభుత్వం సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. కొత్తగా ఇల్లు కట్టుకునే వారు మున్సిపాలిటీకి సమర్పించిన ప్లాన్ ప్రకారమే ఇల్లు కట్టుకునే విదంగా టౌన్ ప్లానింగ్ అదికారులు పర్యవేక్షణ చేయాలని, వార్డు ఆఫీసర్లు నిరంతరం వార్డులలో పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణ అభివృద్ధి కి కట్టుబడి వున్నామని,సిఎం రేవంత్ రెడ్డి ని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరతామన్నారు. ప్రభుత్వ అదికారులు మరింత బాద్యతతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకుని రావాలని , ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా పాలన – పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మంగీ లాల్ , మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి , కౌన్సిలర్ లు వర్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

ముత్తారం,ఏప్రిల్ 02(ప్రజాదర్బార్)ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' గ్రామసభలు గురువారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు,అవసరాలు,

అభివృద్ధి సూచనలను అధికారుల ముందుకు తీసుకువచ్చారు. గ్రామసభల సందర్భంగా తాగునీరు,రహదారులు,విద్య,వైద్య సేవలు, పింఛన్లు,రైతు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజల అభ్యర్థనలు స్వీకరించి,వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో సురేష్,గ్రామ సర్పంచ్ సుదాటి రవీందర్ రావు,కార్యదర్శి నరేష్,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మునగాల ఏప్రిల్ 02(ప్రజా దర్బార్) మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తెచ్చే నూతన పధకాల వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ గ్రామ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు విధిగా పాల్గొనాలని పథకాల అమలుకు సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నేటికీ నూతన పాలకవర్గాలు ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి భవిష్యత్తులో గ్రామంలో మౌలిక సదుపాయాలు అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ లు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం ఆక్రమణకు గురవుతున్న స్థలాలను కాపాడటం లోపాటు పలు ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో ఉన్న సమస్యలు గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లు, ఉప సర్పంచ్ లు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ సభ్యులు, విద్యుత్ అ ధికారులు, స్కూల్ ప్రదాన ఉపాధ్యాయులు, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్ వాడి సమభావ సంఘం లీడర్లు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వార్డు సభను బహిష్కరించిన కౌన్సిలర్

జగిత్యాల, ఏప్రిల్02,(ప్రజాధర్బార్) జగిత్యాల పట్టణం లో 25 వ వార్డ్ కౌన్సిలర్ వార్డు సభను బహిష్కరించారు. పట్టణంలోని 25వ వార్డ్లో స్థానిక కౌన్సిలర్ ఓచోట వార్డు సభ ఏర్పాట్లు చేయగా మున్సిపల్ అధికారులు మరోచోట ఏర్పాట్లు చేసారు. దీంతో వార్డు సభ ఎక్కడ అని ప్రజలు అయోమయానికి గురి అయ్యారు. కౌన్సిలర్ఏర్పాటుచేసిన వార్డు సభవద్దకు మున్సిపల్ కమిషనర్, అధికారులు రాగా.. సభను బహిష్కరించి కౌన్సిలర్ భర్త రాజశేఖర్ గేట్ వేసాడు. దీంతో మున్సిపల్ కమిషనర్ స్పందన, మున్సిపల్ అధికారులు వెను తిరిగి పోయారు. తాను గెలిచినప్పటి నుంచి తన వార్డును పట్టించుకోవడంలేదని కౌన్సిలర్ ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం జీవన్ రెడ్డి అనుచరుడనే తన వార్డును చిన్నచూపుచూస్తున్నారని కాన్సిలర్ జమున రాజశేఖర్ ఆరోపించారు.

# రికార్డు బద్దలు కొట్టిన విజయవాడ డివిజన్

## - 2025-26 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక ఆదాయం నమోదు -02.04.2026 నాడు మీడియా సమావేశంలో వెల్లడించిన విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే సోనాకియా





(ప్రజాదర్బార్/విజయవాడ):2025-26 ఆర్థిక సంవత్సరంలో విజయవాడ డివిజన్ అత్యధిక రాబడిని విచ్చేసిందని విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సునాకియా వెల్లడించారు. గురువారం (02.04.2026) నాడు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోడింగ్ లో అత్యధికంగా 40.631 మిలియన్ టన్నుల సరుకు రవాణాను చేసిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం కంటే 38.347 మిలియన్ టన్నుల ఎక్కువ సరుకు రవాణా లోడింగ్ నమోదు చేసిందని తెలిపారు. దీని ద్వారా అత్యధిక 5,907.20 కోట్ల అత్యధిక ఆదాయం సాధి ంచి తెలిపారు. అలాగే ప్రయాణికుల ద్వారా 1,523.90 కోట్ల రూపాయలతో, 9.93 శాతం వృద్ధి చేసింది అన్నారు. విజయవాడ 74.191 ప్రయాణికులను వారి గమ్యే స్థానాలకు చేర్చిందని డివిజనల్ రైల్వే మేనేజర్ తెలిపారు. ఫ్రైట్ ఆపరేషన్ల ద్వారా 4,166 ఓట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చిందన్నారు. అలాగే టికెట్ చెకింగ్ ద్వారా 74.34 ఆదాయాన్ని సాధించింది అన్నారు. సమయపాలన లో 86.74 శాతం నమోదు చేసినట్లు డివిజనల్ మేనేజర్ తెలిపారు. రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ, ప్రయాణికుల మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో విజయవాడ డివిజన్ ముందుందని తెలిపారు. 152.54 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, అలాగే 50.051 కిలోమీటర్ల మూడవ లైన్ నిర్మించబడిందని తెలిపారు. రైళ్ల వేగాన్ని 110 కిలోమీటర్ల పెంచడం జరిగిందన్నారు. పని సమయంలో 160 కే.యం.పి.హెచ్ కిలోమీటర్లకు పెంచడం జరిగిందన్నారు. తెనాలి, ఇస్తా బాధ లో యార్డుల పునరాభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. రాయనపాడు, తుని, నిడదవోలు, కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు పూర్తి కావడంతో ప్రయాణికులకు బాగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. అలాగే రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి తర్వాత ప్రయాణికుల సంఖ్య అత్యధికంగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోనీ 5 స్టేషన్లలో 10 కొత్త లిఫ్టులు, 4 ఎస్కలేటర్లు (2 స్టేషన్ ల లో), అలాగే ఎనిమిది ఫుడ్ ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం తో పాటు, 31 లెవెల్ క్రాసింగ్ లను తొలగించడం జరిగింది అన్నారు. రైల్వే స్టేషన్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడ్డాయని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా నాలుగు రైళ్లను ఎల్ హెచ్ బి కోచ్ లుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికుల విశ్రాంతి గదులు, అత్యాధునిక సౌకర్యాలతో టాయిలెట్లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. అలాగే రైల్వే స్టేషన్ లో బ్రాండెడ్ టెక్స్టైల్ షాప్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ఏర్పాటుతో ప్రనికుల సమయం ఆదా అవడంతో పాటు రైల్వేలకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పండుగల సీజన్లో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో రైళ్లను నడిపి ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేయడం జరిగిందని తెలిపారు. సైనికులకు ఇబ్బంది నాకు లేకుండా చేసినందుకు ప్రయాణికులు రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని డిఆర్ఎం తెలిపారు. చెత్త పూజ, సంక్రాంతి, దసరా, దీపావళి 2017 రైళ్ళను చక్కగా నడిపి అందరి మన్ననలు పొందడం జరిగిందన్నారు. మొత్తం మీద 5207 ప్రత్యేక రైళ్లను నడిపి ప్రయాణికుల కష్టాలను దూరం చేయడం జరిగిందని తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్) అత్యంత ప్రతిభావంతమైన పాత్రను పోషించి ప్రయాణికుల భద్రతను కాపాడిందని తెలిపారు. రైళ్లలో దొంగిలించిన వస్తువులను పట్టుకొని సొంతదారులకు అప్పగించడం, కిడ్నాప్ అయినా పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం తదితర కార్యక్రమాలలో తక్కువ సమయంలో సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. 168 రైల్వే బ్రిడ్జిలను పునర్నిర్మించడం, 31 బిడ్జిలను ప్రతిష్ట పరచడం లో ఇంజనీరింగ్ విభాగం తన నైపుణ్యాన్ని ప్రదర్శించిందని కొనియాడారు. నిడదవోలు-అప్పికట్ల స్టేషన్ల మధ్య చాలా రోజుల నుంచి ఉన్న వేగపరిమితి కష్టాన్ని తొలగించి దానిని పునరుద్ధరించడం జరిగిందన్నారు. విజయవాడ డివిజన్ అద్భుతమైన విజయాన్ని సాధించింది అని తెలిపారు. విజయవాడ లోని డీజిల్ లోకో షెడ్ ఐంశీ 9001:2015 సర్టిఫికేషన్ సాధించడం విజయవాడ డివిజన్ సాధించిన మరో అద్భుత విజయం అన్నారు. భారతీయ రైల్వే చరిత్రలోనే ఇది ప్రథమం అన్నారు.

# విజయవాడ డివిజన్లో ఘనంగా ఆర్టిజన్ అవగాహన దినం

## - దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం/బి జెడ్ ఏ ప్రపంచ ఆటిజం అవగాహన దినం సందర్భంగా గురువారం విజయవాడ డివిజన్ లో అధిక సంఖ్యలో పాల్గొ న్న మహిళలు



(ప్రజాదర్బార్/విజయవాడ)ప్రపంచ ఆటిజం అవగాహన దినం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ దినాన్ని విజయవాడ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షు వర్షా సోనాకియా అధ్యక్షతన, ఆ సంఘం కార్యదర్శి ఆశా కిరణ్ అలాగే సభ్యులకు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యంగా సంఘం అధ్యక్షురాలు వర్షాలు ఈ దినం యొక్క గొప్పతనాన్ని మహిళలకు, పిల్లలకు వివరించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే ప్రవశిక్షణ తో వెలుగుతూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా ఈ సంస్థ ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉంటూ మార్గదర్శనం చేస్తుందని తెలిపారు. ఆటిజం అనేది ఒక కండిషన్ కాదని అది సహనం, ప్రేమ, కలుపుగోలుతనానికి మార్గదర్శనం చేస్తుం దని తెలిపారు. పుట్టుకతో ప్రతి పిల్లవాడు నమ్మకం, నిజాయితీ పట్టుదల తదితర గుణాలతో పుడతారని, తరువాత పరిస్థితుల ప్రభావంతో వారు రకరకాలుగా మారిపోతారని తెలిపారు. ఎందుకు పిల్లల పట్ల ప్రతి తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వారిపై దృష్టి పెట్టి వారిని సన్మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆటిజం కూడా అదే చెప్తుందని ఆమె వివరించారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ రైల్వే కుటుంబాలకు అన్ని విధాల కీర్తి దిద్దుతూ వారి పిల్లలను సన్మార్గంలో నడిపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

